ప్రజాశక్తి

బుధవారం 27 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఒంగోలు చేరుకున్న యుటిఎఫ్ బైక్ జాతా

ఓపీఎస్‌ను పునరుద్ధరించే వరకూ పోరాటం

- యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు
- జిల్లాకు చేరిన స్వర్ణోత్సవ సంబరాల జాతా

3లో

చీరాల పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సిఐటియు నేతలు, అంగన్‌వాడీలు

అంగన్‌వాడీ కార్యకర్తల నిర్బంధం సిగ్గుచేటు

4లో

వైసిపిలో సస్పెన్షన్ల పర్వం

- మొన్న పెద్దిరెడ్డి.. నేడు భవనం శ్రీనివాసరెడ్డి..
- ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా ఉన్నారనే భావనతో వేటు
- మిగతా అసమ్మతివాదులకు పరోక్షంగా హెచ్చరికలేనా?

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మార్కాపురం ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్నారనే ఉద్దేశంతో అదే స్థానంలో టిక్కెట్టు కోసం పోటీ పడుతున్న పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డిని నాలుగు రోజుల క్రితం పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పర్చూరు ఇన్‌ఛార్జికి వ్యతిరేకంగా ఉన్నారనే భావనతో ఇంకొల్లు జడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి భర్త భవనం శ్రీనివాసరెడ్డిని మంగళవారం నాడు పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. గిద్దలూరు జడ్పీటీసీ మధుసూదన్ యాదవ్ కూడా రెండ్రోజుల క్రితమే వైసిపికి రాజీనామా చేసి తెలుగుదేశంలో చేరారు. ఈయన కూడా ఎమ్మెల్యే అన్నా రాంబాబు తీరును వ్యతిరేకిస్తూ పార్టీ నుంచి బయటకు పోయారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించినా అంతర్గతంగా పార్టీలో ఉన్న విభేదాలేనని సుస్పష్టంగా తెలుస్తోంది.

వేటు పడిన నేతలందరూ పార్టీ జిల్లా నేత బాలినేని శ్రీనివాసరెడ్డి అనుచరగణంగానే ఉన్నారు. ఇప్పటివరకూ వీరిపైనే చర్యలు తీసుకున్నారు. అందుకు కారణం ఎమ్మెల్యే గానీ, ఇన్‌ఛార్జిగా ఉన్న నేతల ఒత్తిళ్లతోనే అని తెలుస్తోంది. పార్టీలో ఎన్నడూ లేనివిధంగా మండలస్థాయి నేతలపై సస్పెండ్ వేటు వేశారు. వైసిపి ఏర్పాటయ్యాక జిల్లా నేతలకు ముఖ్య అనుచర గణంగా ఉన్న కీలకనేతలపై వేటు వేడయం కూడా ఇదే మొదటిసారి. పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్‌రెడ్డి కూడా బాలినేనికి ముఖ్య అను చరుడు. పలు రాష్ట్రాల్లో వివిధ పార్టీల నేతల తోనూ సంబంధాలున్నాయి. సిఎం ఏ జిల్లా పర్యటనకు వెళ్లినా ఆయన కలిసి వస్తుంటారు. పెద్ద పదవి లేకున్నా పరపతి మాత్రం సంపాదించుకున్నారు. అయితే ఆయన మార్కాపురం సీటు ఆశించి అక్కడ ఎమ్మెల్యే, ఆయన సోదరుడి భూదందాలపై దృష్టి సారించారు. అనేకం వెలుగులోకి తెచ్చి పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులూ చేశారు. మీడియాలోనూ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, పెద్దిరెడ్డి ఇద్దరూ సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. అనివార్యంగా కొన్ని వెంచర్లు వేసిన ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం కూడా చేసుకున్నారు. అయితే ఎమ్మెల్యేతో పాటు మంత్రి ఆదిమూలపు సురేష్ ఒత్తిడితో పెద్దిరెడ్డిపై వేటు వేశారనే చర్చ ఉంది. తాజాగా భవనం శ్రీనివాసరెడ్డి కూడా పర్చూరు నియోజకవర్గంలో కీలకనేతగా ఉన్నారు. ఆయనకు, పర్చూరు ఇన్‌ఛార్జికి మధ్య సమన్వయం లేదు. ఇద్దరి మధ్య దూరం పెరిగింది. ఇన్‌ఛార్జితో కొన్ని విషయాల్లో విభేదించినట్లు సమాచారం. దీంతో ఇన్‌ఛార్జి ఒత్తిడితోనే ఆయనపైనా వేటు వేశారు. ప్రస్తుతం రెండు నియోజకవర్గాల్లో ఇలాంటివి జరిగాయి. వాస్తవానికి పార్టీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి వచ్చి సమీక్షలు పెట్టినప్పుడు అన్ని నియోజకవర్గాల్లో ఏదో తరహాలో పార్టీలో విభేదాలు వెలుగుచూశాయి. సంతనూతలపాడు నియోజకవర్గ నేతలు బాహాబాహీకి దిగారు. నాగులుప్పలపాడు ఎంపీపీ అంజమ్మ ఓ నేత చెంప చెల్లుమనిపించారు. కొండపి, కనిగిరి ▶ 2లో

మాట్లాడుతున్న రంగారావు

బ్లాక్ డేను జయప్రదం చేయండి

8లో

రైతులకు అనుకూలించని ఖరీఫ్

- తగ్గిన సాగు విస్తీర్ణం
- జిల్లాలో మొత్తం పంటల సాధారణ సాగు విస్తీర్ణం1,53,136 హెక్టార్లు
- ఇప్పటివరకు జరిగిన సాగు 99,109 హెక్టార్లు

దుక్కులు దున్ని పంటల సాగుకు నీటి కోసం ఎదురు చూపులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ బాపట్ల జిల్లా రైతాంగానికి ఏమాత్రం అనుకూలంగా లేదు. జూన్ నుంచి ఆగస్టు వరకు సక్రమంగా వర్షాలు పడకపోవడంతో పంటల సాగు ఆలస్యం అయ్యింది. తుంగభద్ర, సాగర్ డ్యామ్‌కు ఎగువ ప్రాంతాల్లో కూడా సరైన వర్షాలు పడక జలాశయాలకు నీరు చేరలేదు. ఈ కారణంగా సాగర్ కాలువకు నీటి విడుదల జరగలేదు. కృష్ణా, పశ్చిమ డెల్టాలోని కాలువలకు కూడా మాగాణి సాగుకు సరిపడా నీటి విడుదల జరగలేదు. దీంతో జిల్లాలో సాగర్ కాలువ పరిధిలోని సంతమాగులూరు, అద్దంకి, పంగులూరు ప్రాంతాల భూములను నీరు లేక పంటల సాగు నిలిచిపోయింది. కొమ్మమూరు కాలువ పరిధిలో కూడా బాపట్ల, చీరాల, కారంచేడు, చినగంజాం ప్రాంతాల్లో పంటల సాగు తగ్గింది.

జిల్లాలో ఖరీఫ్‌లో 25 వేల హెక్టార్లలో వరి సాగు నిలిచిపోయింది. మిరప సాగు కూడా 11 వేల హెక్టార్లకు గానూ 3,753 హెక్టార్లలో మాత్రమే సాగు జరిగింది. దాదాపు ఏడు వేల హెక్టార్లలో మిరప సాగు ఖరీఫ్‌లో నిలిచిపోయింది. పత్తి సాగు కూడా 4,395 హెక్టార్లలో నిలిచింది. ఆరుతడి పంటలుగా సాగు చేసే కంది, మొక్కజొన్న సాగు కూడా ఆశించినంతగా లేదు. వర్షాభావం కారణంగా వరి సాగుతో పాటు ఇతర పంటల సాగు కూడా గణనీయంగా తగ్గింది. ఖరీఫ్‌లో ఇతర పంటల సాధారణ సాగు విస్తీర్ణం 21,268 హెక్టార్లు కాగా ఇప్పటివరకు 6804 హెక్టార్లలో మాత్రమే పంటల సాగు జరిగింది. అంటే 14,464 హెక్టార్లలో పంటల సాగు నిలిచిపోయింది. అన్ని పంటల సాగు విస్తీర్ణాన్ని పరిశీలిస్తే జిల్లాలో 54 వేల హెక్టార్లలో పంటల సాగు లేకుండా పోయింది. సెప్టెంబరులో జిల్లాలో కొంతమేర వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు తమకు అనుకూలమైన పంటల సాగుకు పూనుకున్నారు. జలాశయాల్లో నీరు లేనప్పటికీ పులిచింతల నుంచి కృష్ణా కాలువ, కొమ్మమూరు కాలువలను నీటి లభ్యత ఉండటంతో రైతులు వరి సాగు కోసం నార్లు పోసి, నాట్లు వేస్తున్నారు. కొమ్మమూరు కాలువలో కారంచేడు లాకుల నుంచి దిగువకు ఆరు అడుగుల మేర నీరు ఇస్తే జిల్లాలో చినగంజాం వరకు మాగాణి సాగు నీరు సరిపోతాయి. అక్టోబరు నెలలో కూడా వర్షాలు పడితే పంటల సాగు విస్తీర్ణం ఒకింత పెరిగే అవకాశం ఉంది. లేదంటే ఈ ఏడాది జిల్లాలో ధాన్యం, మిర్చి, పత్తి, పొగాకు ఉత్పత్తులు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది.

బాపట్ల జిల్లాలో ఖరీఫ్ సాగు వివరాలు

పంట రకం	సాధారణ విస్తీర్ణం (హెక్టార్లలో)	ప్రస్తుత సాగు (హెక్టార్లలో)
వరి	1,09,169	83,703
మిరప	11,047	3,753
పత్తి	5,582	1,187
కంది	2,311	946
మొక్కజొన్న	752	818
మినుము	2005	1224
వేరుశనగ	1003	668
ఇతర పంటలు	21,268	6,804
మొత్తం	**1,53,136**	**99,109**

'సాఫ్ట్‌వేర్'తో ఫార్మసీ రంగం పోటీ

ప్రజాశక్తి-మార్కాపురం

సాఫ్ట్‌వేర్ రంగంతో ఫార్మసీ రంగం పోటీ పడుతోందని టిసిఎస్ కంపెనీకి చెందిన ప్రాసెస్ అసోసియేట్ కందుల హరిత తెలిపారు. స్థానిక శామ్యూల్ జార్జి ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ రంగంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల పూర్వ విద్యార్థిని కందుల హరిత విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫార్మసిస్ట్ డే గురించి ప్రత్యేకంగా వివరించారు. ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు సమాన వేతనం ఫార్మసీ విద్యార్థులు పొందుతున్నారని తెలిపారు.దానికి గల కారణాలు ఆమె విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. క్లినికల్ డేటా మేనేజ్‌మెంట్ గురించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్, ప్రిన్సిపల్ డాక్టర్ రాజా జయరావు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ సునీత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అసమానతలను ప్రోత్సహించే

సనాతన ధర్మాన్ని నిర్మూలించాల్సిందే

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజల మధ్య అసమానతలను ప్రోత్సహించే సనాతన ధర్మాలను నిర్మూలించాల్సిందేనని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. హేతు వాద సంఘం ఆధ్వర్యంలో 'ఏది సనాతన ధర్మం...? ఏది సమతా ధర్మం'అనే అంశంపై స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమవేశం నిర్వహించారు. సమావేశంలో హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్నే వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సనాతన ధర్మాలు పేరుతో వేదాలు, శ్రుతులు మనుషుల మధ్య అసమానతలు సృష్టిస్తున్నాయని తెలిపారు. జన విజ్ఞాన వేదిక నాయకులు ఎవి. పుల్లారావు మాట్లాడుతూ బ్రాహ్మణీయ భావజాలం సమాజాన్ని ముక్కలు చేసిందన్నారు. సమా జంలో అసమానతలను సృష్టించిందని, కాబట్టి బ్రాహ్మణీయ భావ జాలాన్ని తరిమికొట్టాలన్నారు. అనంతరం ప్రముఖ పాత్రికేయుడు కావూరి సుబ్బారావు నాల్గవ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పించారు. సమావేశంలో బహుజన రచయితల సంఘం అధ్యక్షుడు నూకతోటి రవికుమార్, పౌర సమాజం నాయకుడు గుమ్మళ్ల నరసింహారావు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్, సిపిఐ నాయకులు చౌదరి, హేతువాద సంఘం జిల్లా అధ్యక్షుడు కాలేషా పాల్గొన్నారు.

నేడు స్పందన కార్యక్రమం రద్దు

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంలోని నేడు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించాల్సిన ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తహశీల్దారు రవీంద్రారెడ్డి తెలిపారు. ప్రజలు ఈవిషయాన్ని గమనించాలన్నారు.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL CUM III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD

M.V.OP. No. **1938** OF **2019**

Between:

Gampala Simhadri & 5 others **...Petitioners**

AND

Gavini Nagaraju & 2 others **...Respondents**

To,

Burla Rajesh, S/o. Venkata Rao, aged Major, Occ.:Tractor Driver, R/o. Gavinivaripalem, Chirala Mandal, Prakasam District.

...Respondent No.3

Whereas the Petitioner herein has instituted MVOP for seeking compensation on the account of accident against you. You are hereby summoned to appear in the court of Hon'ble III Addl. Chief Judge, City Civil Court at Hyderabad, in person or through Advocate duly instructed, on **18-10-2023** at **10:30** a.m., failing which the matter will be heard and decided ex-parte.

//By order of the Hon'ble Court//

G.GOWRI SHANKER

Advocate

16-2-147/38, Anand Nagar,
Behind Chermas, Signature Bar,
Malakpet, Hyderabad.
Cell No.9246533756

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, ఈతముక్కల మండలం, పల్లెపాలెం గ్రామనివాసి **అప్పనగారి వెంకటేశ్వర్లు** గారి కుమారుడు అప్పన గారి **లక్ష్మీనరసింహారావు** ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్ తల్లి గారైన అప్పన నాగేశ్వరమ్మ భర్త అప్పనగారి వెంకటేశ్వర్లు ఆమెకు పూర్వీకుల ద్వారా సంక్రమించబడి, నా క్లయింట్ పేరు మీద ఒక సెటిల్మెంట్ దస్తావేదును వ్రాయించి ఒంగోలు సబ్ రిజిస్టర్ వారి ఆఫీస్ లో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెంబర్ **5155/2023** ద్వారా నా క్లయింట్ కి సంక్రమించబడి తదాది నా క్లయింట్ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగి యున్నారని మరియు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని **"కెనిఫిన్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్"** ఒంగోలు వారి వద్ద తనఖా ఉంచి ఋణం తీసుకొనుచున్నారు. కావున ఎవరికైనను సదరు ఆస్థి గురించి గాని, హక్కుల గురిం గాని అభ్యంతరాలు వున్నయెడల లిఖితపూర్వకంగా తగిన దస్తావేజులతో ఈ నోటీసు ప్రకటించిన (ఏడు) దినముల లోపు ఈ క్రింది సంతకం దారుని సంప్రదించగలరు. లేని యడల ఎవ్వరికీ ఏ విధమైన అభ్యంతరాలుగాని, హక్కులు గానీ లేవని భావించి మా క్లయింట్ దిగువ షెడ్యూల్ ఆస్తి పై ఋణము తీసుకొనగలరు గడువు తరువాత వచ్చు అభ్యంతరాలును మా క్లయింట్ గాని రుణదాతను కానీ సిద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయటమైనది. షెడ్యూల్ :ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కొత్తపట్నం మండలం, ఈతముక్కల గ్రామ పంచాయితీ ఏరియా, ఈతముక్కల గ్రామకంఠం. సర్వే నెంబర్ :738/2, విస్తీర్ణం 145.2 చ.గ కాళీ స్థలం కు **హద్దులు :** తూర్పు :విశ్వనాధపల్లి సోమయ్య గారి ఆస్తి, పడమర : రోడ్, ఉత్తరం : రోడ్ దక్షిణం : అప్పనగారి లక్ష్మి నరసింహారావు గారి ఆస్థి. ఈ హద్దుల లో 145.2 చ.గ లేదా 1306.80 చ. అ గా గల ఖాళీస్థలమునకు సంబంధించి యావత్తు ఈజె మెంట్ హక్కులతో సహా

శిఖాకొల్లి రమేష్
న్యాయవాది, ఎ-బ్లాక్, 4వ ఫ్లోర్, షాప్ నెం.5(ఎ),
గుప్తాస్ స్క్వైర్, 60 ఫీట్స్ రోడ్, ఒంగోలు
ప్రకాశం డిస్ట్రిక్ట్, ఫోన్ : 9949136259

స్థలం :ఒంగోలు
తేది :**26-09-2023**

వైసిపిలో సస్పెన్షన్ల పర్వం

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో అసమ్మతి నేతలు నేరుగా తమ అభిప్రాయాలు చెప్పారు. కనిగిరిలో ఎమ్మెల్యే బుర్రాకు టిక్కెట్టు ఇవ్వవద్దని పలువురు జడ్పీటీసీలు, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ స్పష్టంగా చెప్పారు. కొండపిలోనూ రెండు గ్రూపుల మధ్య నాయకత్వ పోరు నడుస్తూనే ఉంది. దర్శిలోనూ ఇదే పరిస్థితి. అయితే అన్ని నియోజకవర్గాల్లో పార్టీలో ద్వితీయస్థాయి నేతల వైఖరి పార్టీకి ఇప్పుడు సవాలుగా మారింది. అసమ్మతిని ఏదోరకంగా అణచకపోతే నష్టం తప్పదనే భావనలో అధిష్టానం వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతానికి ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలకు వ్యతి టరేకంగా ఉన్న నేతలపై వేటు వేయాలనే ఆలోచనకు వచ్చాకే వీరిద్దరిపై చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ చర్యలతో మిగతావారికి పరోక్షంగా హెచ్చరిక చేసినట్లు అవుతుందనే ఆలోచనకు వచ్చారు. పైగా పార్టీ నుంచి సస్పండ్ చేసిన ఇద్దరూ పార్టీకి బలమైన సామాజికవర్గానికి చెందిన నేతలు కావడం విశేషం. దీంతో మిగతా అసమ్మతి నేతలు మౌనంగా దారికి వస్తారనే భావనలో అధిష్టానం ఉంది. ఈ వైఖరితో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు చేసే అక్రమాలు, అవినీతిని ప్రశ్నించిన నేతలపై అసమ్మతి ముద్ర వేదయం, పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారనే కారణంతో చర్యలు తీసుకుంటే పరిస్థితులు అదుపులోకి వస్తాయా?అనేదీ ఆలోచించాలి. కీలక నేతలపై చర్యలు తీసుకుంటే ఎన్నికల్లో వారి ప్రభావం చాలా ఉంటుంది. ఈ పంథాలో అసమ్మతి నేతలను అణచడం సాధ్యమా? అనే చర్చ కూడా వస్తోంది. పార్టీలో పరిస్థితులను, విభేదాలను చక్కదిద్దు కోకుండా పార్టీ కోసం పనిచేసిన వారిపై ఎమ్మెల్యేల ఒత్తిళ్లతో ఇలా చర్యలు తీసు కోవడాన్ని కొందరు తప్పు పడుతున్నారు. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిల వ్యవహారాలను ప్రశ్నిస్తే సస్పెండ్ తప్పదనే సంకేతాలు ఇచ్చారా? అనేదీ చర్చగా మారింది. గత ఎన్నికలకు ముందున్న పరిస్థితి ప్రస్తుతం వైసిపిలో కనిపించడం లేదు. ఆనాడు అధికారం కోసం అందరూ ఒకటై పోరాడారు. ఇప్పుడు విభేదాలు, అసమ్మ తులు, అసంతృప్తులతో ఎవరిదారి వారిదైంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసిపిలో ఈ పరిణామాలు చర్చకు దారితీస్తున్నాయి.

వాహనాల తనిఖీ

పొదిలి : ఆర్‌టిసి డిపో వద్ద రవాణా శాఖా అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు జరిమానాలు విధిం చినట్లు దర్శి మోటారు వైహికల్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తెలిపారు. మొత్తం 18 వాహనాలకు రూ. 35 వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జె.సుందరరావు, డిపో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వలి, వాసు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK AMEENULLA**, S/o. **SHAIK IMDAD ALI**, resident of D.No.37-2-76-2, Islampet, 1st Lane, Ongole, Prakasam District, A.P - 523001. By mistake my wife name wrongly entered in my Passport as **SHAIK SAMEENA BEGUM** instead of **SHAIK SAMEENA** Here after my wife name is konwn as **SHAIK SAMEENA** as per affidavit dated 26-09-2023.

సర్వసభ్య సమావేశం

ఇందుమూలముగా ప్రకాశం జిల్లా MACTసొసైటీ లిమిటెడ్ ఒంగోలు సభ్యులు అందరికీ తెలియజేయడ ఏమనగా ఈ సంవత్సరం వార్షిక సర్వసభ్య సమావేశము తేది:30-09-2023 న సాయంత్రం 4.30 లకు ఒంగోలు సొసైటీ ఆఫీస్ నందు జరుపుటకు తీర్మానించడమైనది కావున సభ్యులు అందరికీ తెలియజేయడమైనది

ఇట్లు

మేనేజింగ్ డైరెక్టర్

ప్రకాశం జిల్లా MACT సొసైటీ లిమిటెడ్

మాతా శిశు వైద్యశాల ఎదురు, ఒంగోలు

దావా నోటీసు

ఒంగోలు 1వ అదనపు జూనియర్ జిల్లా జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం:264/2022

స్వర్ణ నరసయ్య ...వాది

వర్సెస్

మోటుపోతుల వెంకటేశ్వర్లు .... ప్రతివాది

To,

మోటుపోతుల వెంకటేశ్వర్లు,
తండ్రి చలపతి అలియాస్ వెంకట చలపతిరావు,
వయస్సు 51 సం.లు, హిందువు, వ్యాపారం,
వెంకటేశ్వర కాలనీ, ఉడ్ కాంప్లెక్స్,
100 అడుగుల రోడ్డు, డోరు నెం.6-17,
ఒంగోలు టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన వాది పై తెలిపిన దావాను తనకు మీ నుండి రావలసినప్రోనోటు బాకీ మొత్తము రూ.5,69,664/-లను రాబట్టుకొను నిమిత్తము మీపై దావా దాఖలు చేయగా, సదరు దావా మీ నోటీసు నిమిత్తం తేది 05.10.2023కి పై తెలిపిన కోర్టువారి యెదుట వాయిదా అయివున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్ననూ పై తెలిపిన కోర్టువారి యెదుట తేది 05.10.2023న ఉదయం 10:30 ని.లకు హాజరై మనవి చేసుకొనవలసినదిగా తెలియపరచడమైనది. లేని యెడల మీ పరోక్షమున పై దావాను తీర్మానం చేయుదురని తెలియపరచడమైనది.

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు,

తేది:26-09-2023 **ఇట్లు**

కరణం వాసుదేవరావు,
వాది తరపు న్యాయవాది,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

లీగల్ నోటీసు

నా క్లయింటు షేక్ అజీమీ భర్త ముల్లా జిందాబాష, వయసు 21 సం.లు, విశ్వనాధపురం, పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, వారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునదేమనగా,

ఈ క్రింది నోటీసు షెడ్యూలు ఆస్థి పొదిలి గ్రామంలో కలదు. ఈ నోటీసు షెడ్యూలు ఆస్థిలో నాకు క్లయింటు కు హక్కు కలదు. అలాగే నా క్లయింటు కు 1/6వ భాగము, మరియు షేక్ జలీల్ తండ్రి లేటు గుర్రాల ఖాసిం సాహెబ్ కు 3/6వ భాగము, షేక్ రహిమాన్ తండ్రి గుర్రాల ఖాసిం సాహెబ్ కు 1/6వ భాగము, షేక్ ఫర్హానా భర్త అబ్దుల్ సత్తార్, తండ్రి షేక్ రెహమాన్ కు 1/6వ భాగములు కలవు. కానీ సదరు షేక్ జలీల్, షేక్ రహిమాన్, మరియు షేక్ ఫర్హానాలు నోటీసు షెడ్యూల్ ఆస్థిలో భాగపంపకము చేసుకొనుటకు కలిసి రావటం లేదు. కావున నా క్లయింటు తనకు రావలసిన భాగం కొరకు శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు భాగ పంపకము దావా వేసి యున్నారు. దావా నెంబరు ఓ.ఎస్. 133/2023. ఈ దావా కోర్టులో పెండింగ్ లో ఉన్నది. కానీ షేక్ జలీల్, షేక్ రహిమాన్, షేక్ హైదర్ ఆలీ అను వారులు నోటీసు షెడ్యూలు ఆస్థిని నా క్లయింటుకు తెలియకుండా మరియు పై విషయమును మరుగున పరచి, నా క్లయింటు క్లెయిమ్ ను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో విక్రయం చేయుటకు ప్రయత్నం చేయుచున్నారని నా క్లయింటుకు తెలిసినది. ఈ నోటీసు షెడ్యూలు ఆస్తిని ఎవరైనా క్రయవిక్రయాలు చేసిననూ చట్టప్రకారం చెల్లదు. కావున ఈ నోటీసు ద్వారా నా క్లయింటు యావన్మందికి తెలియజేయడమైనది.

నోటీసు షెడ్యూలు ఆస్థి

ప్రకాశం జిల్లా ఒంగోలు రి. డి. పొదిలి సబ్ డివిజన్ పొదిలి మండలం పొదిలి గ్రామ

అయిటం నెం:1 పొదిలి గ్రామ సర్వేనెం:1157/7 రు దాఖల మెట్ట య.0.82 సెంట్ల భూమికి హద్దులు:
తూర్పు : గుర్రాల ఫకీర్ అహ్మద్ గారి భూమి
దక్షిణం : గుర్రాల ఫకీర్ అహ్మద్ గారి భూమి
పడమర : షేక్ సుభాని గారి భూమి
ఉత్తరం : సయ్యద్ ఖాదర్ బాషా గారి భూమి.
ఈ హద్దులలోని మెట్ట భూమి య.0.82 సెంట్లు.
అయిటం నెం:2 సర్వే నెం:1116/2ఎ రు దాఖలా మెట్ట భూమి య.0.68 సెంట్లు.
అయిటం నెం:3 సర్వే నెం:1116/2బి రు దాఖలా మెట్ట భూమి య.3.00 సెంట్లు.
2,3 అయిటంలు కలిసి ఏక ప్రదేశమున య. 3.68 సెంట్లు గాగల మెట్ట భూమికి హద్దులు:
తూర్పు : ముల్లా నాయబ్ రసూల్ గారి భూమి.
దక్షిణం : దారి.
పడమర : రోడ్డు.
ఉత్తరం : చెరువు.
ఈ హద్దులలోని మెట్ట భూమి య 3.68 సెంట్లు.
అయిటమ్ నెం:4 ప్రకాశం జిల్లా, మార్కాపురంరి. డి పొదిలి స. డి, పొదిలి మండలం, పొదిలి గ్రామ పంచాయతీ, పొదిలి గ్రామ సర్వే నెం.168/2 రు దాఖల నవాబ్ మిట్ట ఏరియాలోని ఎ 8వ వార్డు, నియర్ డోర్ నెం. 8/161 రు తూ -ప 33 1/2 అడుగులు, ఉ -ద 58 అడుగులు లేక 216 చదరపు గజాలుగా గల స్థలమునకు హద్దులు:
తూర్పు : గుర్రాల మజ్ను సాహెబ్ గారి దొడ్డి.
దక్షిణం : మేము సొంతంగా వదిలిన బాట.
పడమర : ఇమ్మన చిన్న మహబూబ్ వలి గారి ఇల్లు.
ఉత్తరం : జంగిల్ గారి బికారి దొడ్డి స్థలము.

పై హద్దులలోని స్థలము 216 చదరపు గజాలు మామూలు దారి హక్కులతో సహా

ఇట్లు
ముల్లా ఖాదర్‌వలి,
న్యాయవాది,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ నెం:9704764886

దావా నోటీసు

ఒంగోలు 1వ అదనపు జూనియర్ జిల్లా జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.207/2022

ఓ.ఎస్.నెం.264/2022

స్వర్ణ నరసయ్య ....పిటిషనరు

వర్సెస్

మోటుపోతుల వెంకటేశ్వర్లు ... రెస్పాండెంట్

To

మోటుపోతుల వెంకటేశ్వర్లు.
తండ్రి చలపతి అలియాస్ వెంకట
చలపతిరావు,వయస్సు 51 సం.లు,
హిందువు, వ్యాపారం, వెంకటేశ్వర కాలనీ,
ఉడ్ కాంప్లెక్స్,100 అడుగుల రోడ్డు,
డోరు నెం.6-17, ఒంగోలు టౌన్ & మండలం,
ప్రకాశం జిల్లా.

పై తెలిపిన కోర్టువారి ఎదుట పై తెలిపిన పిటీషనరు ఈ దావాలో పై తెలిపిన పిటీషన్ ను తనకు మీ నుండి రావలసిన ప్రోనోటు బాకీ మొత్తము రూ.5,69,664/-లను వసూలు పరచుకొను నిమిత్తము మీ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని జప్తు చేయు నిమిత్తము ఆర్డర్ 38, రూలు 5 మరియు సెక్షన్ 151 సి.పి.సి. ప్రకారము పిటీషన్ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం పై తెలిపిన కోర్టువారి యెదుట తేది 05.10.2023 కి వాయిదా అయివున్నది. ఇందు విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్ననూ పై తెలిపిన కోర్టువారి యెదుట తేది 05.10.2023న ఉదయం 10:30 ని?లకు హాజరై మనవి చేసుకొనవలసినదిగా తెలియపరచడమైనది. లేని యెడల మీ పరోక్షమున పై పిటీషన్ ను తీర్మానం చేయుదురని తెలియపరచడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రీ, టంగుటూరు మండలం, వల్లూరు పంచాయితీ, వల్లూరు సర్వే నెం.396/5, విస్తీర్ణం య.0-21 సెంట్లులో య.0-15.3/4 సెంట్లులో భాగపంపిణీ జరుగని ప్రతివాది సగ భాగము య.0-15.3/4లోని య.0-07.3/4 సెంట్లు స్థలముకు హద్దులు :
తూర్పు : పాకల సుబ్బారావు గారి భూమి
దక్షిణం : తుపాకుల అక్కమ్మ గారి భూమి
పడమర : గోసు సుబ్బయ్య గారి భూమి
ఉత్తరం : దాచేపల్లి రామారావు గారి భూమి
మార్కెట్ వాల్యూ : రూ.15,00,000/-లు

// కోర్టువారి ఉత్తర్వులతో //

ఒంగోలు,

తేది : **26.09.2023** **ఇట్లు**

కరణం వాసుదేవరావు,
వాది తరపు న్యాయవాది,
ఒంగోలు, ప్రకాశం జిల్లా,

ప్రజాశక్తి
బుధవారం 27 సెప్టెంబర్ 2023

ఓపీఎస్‌ను పునరుద్ధరించే వరకూ పోరాటం

● యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు
● జిల్లాకు చేరిన స్వర్ణోత్సవ సంబరాల జాతా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తోందని, ఓపిఎస్ విధానం అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానం ఉపాధ్యాయుల హక్కు అని, ఓపిఎస్‌ను పునరుద్ధరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) స్వర్ణోత్సవ సంబరాలు అక్టోబర్ 1న విజయవాడలో జరగనున్న నేపథ్యంలో స్వర్ణోత్సవ సంబరాల జాతా అనంతపురం జిల్లా హిందుపురం నుంచి బయలుదేరి మంగళవారం జిల్లాలో ప్రవేశించింది. జిల్లాలోని కనిగిరి, బేస్తవారపేట, మార్కాపురం, పొదిలి, చీమకుర్తి మీదుగా ఒంగోలు చేరుకుంది. ఒంగోలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద స్వర్ణోత్సవ సంబరాల జాతాకు జిల్లా నాయకులు స్వాగతం పలికారు. జిల్లా కార్యాలయం వద్ద యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు ఆదినారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ యుటిఎఫ్‌లో బలమైన నాయకునిగా ఉపాధ్యాయుల హక్కుల కోసం 20 ఏళ్ళ పాటు పోరాడిన దాచూరి రామిరెడ్డి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలో బైక్ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. స్వర్ణోత్సవ సంబరాల జాతాకు మద్దతుకు ఒంగోలు నగరంలో ఉపాధ్యాయులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, ఎస్.రవి, కోశాధికారి ఎన్.చిన్న స్వామి, ఉపాధ్యక్షులుషేక్ అబ్దుల్ హై, జి.ఉమామహేశ్వరి, జిల్లా కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వర్లు, వై.వెంకట్రావు, బి.విశ్వనాథ్, ఝాన్సీలక్ష్మిభాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కాపురంలో పతాకావిష్కరణలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

మార్కాపురం: ఉపాధ్యాయుల హక్కులను పోరాడి సాధించుకోవడంలో యుటిఎఫ్ ముందుతరం నాయకత్వం చూపిన మార్గంలో నడుస్తూ.. ప్రభుత్వం నుంచి వస్తున్న సవాళ్ళను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ బైక్ జాతా మంగళవారం సాయంత్రం ప్రకాశం జిల్లాకు చేరుకుంది. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతా ఈ నెల 21న హిందూపురంలో ప్రారంభమైన సంగతి తెలిసిందే.. ఈ జాతా మార్కాపురం ప్రాంతానికి మంగళవారం చేరుకుంది. తొలుత యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకుడు వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కొమ్మోజి శ్రీనివాసరావు, యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.రవి, జిల్లా అధ్యక్షులు ఓవీ వీరారెడ్డి, సీనియర్ నాయకులు ఎం.ప్రేమమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సహాధ్యక్షులు జిల్లా సిపిఎస్ కన్వీనర్ అబ్దుల్‌హై, జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్ బి.శ్రీరాములు, పెద్దారవీడు తర్లుపాడు, మార్కాపురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సీనియర్ మహిళా నాయకురాలు ఝాన్సీపాల్, బేబీరాణి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

కనిగిరి: యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలలో భాగంగా కనిగిరిలో మంగళవారం శిలాఫలకాన్ని సీనియర్ నేత వి.మాలకొండారెడ్డి, పతాకాన్ని మాజీ గౌరవాధ్యక్షులు ఎన్.రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, అధ్యక్షులు ఓ వీరారెడ్డి, సీనియర్ నేత కష్ణమూర్తి, డి.సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్‌కె.కాజా రహంతుల్లా, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రాము పాల్గొన్నారు.

పొదిలి: యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు కోరారు. స్వర్ణోత్సవ రాష్ట్ర జాతా మంగళవారం పొదిలికి చేరింది. పొదిలి ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓవి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, సహాధ్యక్షులు అబ్దుల్ హై, కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు, పొదిలి, కొనకనమెట్ల మండలాల నాయకులు పి వెంకటేశ్వర్లు, బి.బుజ్జి బాబు, జి వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, జి శ్రీనివాసరావు, ఎస్ సుబ్బారావు, ఆంజనేయ రెడ్డి, నరసారెడ్డి, అనిల్ కుమార్, రాజారావు పాల్గొన్నారు.

చీమకుర్తి: యుటిఎఫ్ స్వర్ణోత్సవ బైక్ జాతా చీమకుర్తికి చేరుకుంది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్‌లో ఉపాధ్యాయులను కలిసి జాతా సభ్యులు మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓవి వీరారెడ్డి, ఎస్.రవి మాట్లాడారు. అక్టోబర్ 1న విజయవాడ సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ ప్రారంభ సభను జయప్రదం చేయాలని, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. అనంతరం దాచూరి రామిరెడ్డి యుటిఎఫ్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు అబ్దుల్ హై, నల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె అక్బర్, చలువాది శ్రీను, ఉపాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఎస్‌కె శిలార్, చల్లా శ్రీను, వీరారెడ్డి, ఎన్.పీరుసాహెబ్, పి.రమేష్, మల్లికార్జునరావు, పర్వతం భాస్కర్, బొడ్డు ఆంజనేయులు, చాట్ల శ్రీను, ముప్పరాజు వెంకటరావు, కొపర్తి శ్రీను, శైలజ, నాగమల్లేశ్వరి, కృష్ణమూర్తి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పిసి.పల్లి

ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి సమయంలో చోటు చేసుకుంది. మండలంలోని గోపవరపువారి పల్లెకు చెందిన గోపవరపు బాలచెన్నారెడ్డి(46) సోమవారం రాత్రి భార్య వెంగమ్మతో కలిసి గోపవరపువారిపల్లె నుంచి అత్తగారి ఊరి అయిన శంకరాపురంకు మోటార్‌సైకిల్‌పై వెళ్తున్న సమయంలో రైస్ మిల్లు వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో బాలచెన్నారెడ్డికి పిసిపల్లి ప్రాథమిక వైద్యశాలలో ప్రాథమిక వైద్యం చేసి మెరుగైన చికిత్స కోసం కనిగిరికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఒంగోలు వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడు బిల్డారిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భార్య ఇంటి వద్ద కూలీ పనులకు చేసుకుంటున్నారు.

ప్రమాదంలో రోడ్డుపై గాయాలతో ప్రయాణీకులు

రోడ్డు ప్రమాదంలో 10 మందికి గాయాలు

ప్రజాశక్తి వేటపాలెం

మండల పరిధిలోని 216 జాతీయ రహదారి చల్లారెడ్డిపాలెం, రామన్నపేట పంచాయతీల పరిధిలోని పాత బైపాస్ కొత్త బైపాస్ జంక్షన్ దగ్గర మామిడి తోట ఎదురుగా ప్రయాణికులతో వెళ్తున్న అప్పి ఆటో మంగళవారం రోడ్డు ప్రమాదానికి గురైంది ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. మిగిలిన వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై జి.సురేష్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని క్షేత్రగాత్రులను 108 వాహనం ద్వారా చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. బాధితులు బాపట్ల జిల్లా బాపట్ల మండలం దరివాద కొత్తపాలెంకు చెందినవారుగా తెలిపారు. వారంతా కనపర్తిలో తన బంధువులు చనిపోతే కడచూపు కోసమై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వేటపాలెం ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు.

మృతుని భార్యకు వైఎస్ఆర్ భీమాను అందజేస్తున్నదృశ్యం

వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయం అందజేత

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గనివనిపాడు గ్రామంలో ఇటీవల చింతగుంట్ల మరియదాసు(35) గుండె పోటుతో మతి చెందారు. దాంతో వారి భార్య మరియమ్మకు వైఎస్ఆర్ భీమా తక్షణ సహాయం కింద రూ.10వేలను సర్పంచ్ పాలూరి లక్ష్మి, వెంకటేశ్వర్లు మంగళవారం అందజేశారు. వారితో పాటు పంచాయతీ సెక్రటరీ కష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ శివరామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్వే పరిశీలన

ప్రజాశక్తి-పుల్లలచెరువు

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిఎల్‌డిఒ సాయికుమార్ తెలిపారు. మండల పరిధిలోని చాపలమడుగు, మల్లాపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష సర్వేను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 1 నుంచి 27 వరకూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా జగనన్నకు చెబుదాం, గడప గడపకు కార్యక్రమాల్లో వచ్చిన వినతులు పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంవిఎస్ పార్వతి

పోషకాహార మహోత్సవాలు

ప్రజాశక్తి-పామూరు

కనిగిరి ఐసిడిఎస్ పరిధిలోని వగ్గం పల్లి సెక్టార్లోనీ నర్ర మారెళ్ళ అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మహోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలో వైఎస్ఆర్ కిట్లు, బాలామతం, గుడ్లు, పాలు, కూరగాయలు, పండ్లు, తణధాన్యాలతో తయారు చేసిన వంటకాలతో లోగోను ప్రదర్శించడ మైనది. సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం సరఫరా చేసే పోషకాహారం తీసుకోవడం వలన మీరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే వైఎస్సార్ కిట్‌లో ఉండే పోషకాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అందులో ఉండే పిట్టు, చక్కి తదితర పోషక పదార్థాలు మంచి పోషకాలు ఇస్తాయని తెలియజేశారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ఇవ్వాలని అవి మొదటి టీకా వలె పని చేస్తాయన్నారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి పోషకాహారాన్ని సక్రమంగా తీసుకోవడంవల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీమతి గంధం సుధారాణి, అంగన్వాడీ కార్యకర్త సునీత, సహాయకురాలు రుతమ్మ, గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో ముద్దాయి అరెస్టు

సిఐను అభినందించిన డిఎస్‌పి, ఎస్‌పి

ప్రజాశక్తి-దర్శి

ముండ్లమూరు మండలం నందమూరు నగర్‌కు చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో చేవూరి వెంకట్రావును అరెస్టు చేసినట్లు స్థానిక సిఐ జె.రామకోటయ్య తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నందమూరునగర్‌లో ఇంట్లో ఎవరూ లేని సమయంలో మైనర్ బాలికను ఇంట్లోకి వెళ్లి బాలిక నోట్లో గుడ్డలు కుక్కి బలవంతం చేసిన సమయంలో ఎవరికైనా చెపితే చంపుతానని బెదిరించాడు. అనంతరం మైనర్ బాలిక జరిగిన సంఘటనను ఇంట్లో అమ్మమ్మ నాగలక్ష్మికి తెలుపగా ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మంగళవారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. ముద్దాయిని పట్టుకోవడంతో సిఐను డిఎస్‌పి, ఎస్‌పి అభినందించారు.

సిఐ రామకోటయ్య

రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి బాపట్ల

ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్ – 19 బాల బాలికల జట్ల ఎంపిక బాపట్ల అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 19 విభాగంలో రైఫుల్ షూటింగ్, చెస్, రోప్ స్కిప్పింగ్, బాల బాలికలను ఎంపికచేశారు. ఎంపిక కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా క్రీడా కార్యదర్శి జి. కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాల నలుమూలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో గుంటూరు జిల్లా తరఫున పాల్గొంటారని కోటేశ్వరమ్మ తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులతో పాఠశాల ఉపాధ్యాయులు

అంగన్వాడీ కార్యకర్తల నిర్బంధం సిగ్గుచేటు

◆ చీరాలలో సిఐటియు నాయకులు అరెస్టు, విడుదల ◆ రేపల్లెలో నిరసన ధర్నా

ప్రజాశక్తి - చీరాల

అంగనవాడి కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో నిర్బంధించడం సిగ్గుచేటని సిఐటియు నాయకులు అన్నారు. అంగన్వాడీలపై పోలీసుల ధమన కాండను నిరసిస్తూ స్థానిక గడియార స్థంభం సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు మాట్లాడారు. విజయవాడలో మహా ధర్నాకు వెళ్లిన అంగన్వాడీలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానని జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయమని కోరినందుకు అరెస్టు చేయటం దారుణం అన్నారు. తక్షణమే అంగ న్వాడీలతో చర్చించి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ నేపథ్యంలో ధర్నా చేస్తున్న

రేపల్లెలో ధర్నా చేస్తున్న అంగనవాడీ కార్యకర్తలు (సిఐటియు)

సిఐటియు నాయకులను, మద్దత్తు తెలిపిన కార్మికులను వన్ టౌన్ ఎస్సై జానీ అడ్డుకొని స్టేషన్‌కు తరలించారు. తిరిగి మధ్యాహ్నం తర్వాత విడుదల చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ బాబురావు, పి కొండయ్య, లింగం జయరాజు, ఐవి ప్రసాద్ పాల్గొన్నారు.

రేపల్లె : అంగన్‌వాడీ కార్యకర్తల అరెస్టులు, తీవ్ర నిర్బందం సిగ్గుచేటని అంగనవాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) బాపట్ల జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ అన్నారు. ఏపి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో బస్టాండ్ సెంటర్లో మంగళవారం నిరసన తెలిపారు. సీఐటీయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతు పోలీసులతో ప్రభుత్వం నడపాలనుకుంటే భవిషతూలో ఇంటి దోవపట్టక తప్పదని హెచ్చరించారు. ధర్నాకు అనుమతి కోరినా పోలీసులు నిరాకరించారని అన్నారు. కుటుంబ సభ్యులను కూడా పోలీసు స్టేషన్లకు తీసుకెళ్ళారని అన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో అంగన్‌వాడీల కోర్కెలను ఆమోదిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కె రత్నకుమారి,హేమలత, రజని, సిఐటియు నాయకులు కె రమేష్, జె ధర్మరాజు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష వైద్యపరీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

'ఆరోగ్య సురక్ష' ఇంటింటి సర్వే

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేస్తున్నారు. భట్టిప్రోలు 2వ సచివాలయం పరిధిలో గత నాలుగు రోజులుగా వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి రోగులకు ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తు న్నామని ఎఎన్ఎం రత్నకుమారి, బ్యూల తెలిపారు. పరీక్షలు అనంతరం టోకెన్ ఇచ్చి అక్టోబర్ 4న జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యులతో ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని పిహెచ్‌సి డాక్టర్ డిఎల్ పద్మజ కోరారు. మరో 15 రోజులపాటు సర్వే కొనసాగుతుందని తెలిపారు. కార్యక్ర మంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు ఉన్నారు.

ఇఇ థామస్‌ను సన్మానిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

విద్యుత్ ఈఈ థామస్‌కు సత్కారం

ప్రజాశక్తి - చీరాల

ఎపిసిపిడిసిఎల్ ఈఈగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఈఈ జాన్ థామస్‌ను ఏపీఎస్ఈబి ఎస్‌సి అండ్ ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆయనను సత్కరించారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఇ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో వేటపాలెం ఏడి జె శ్రీనివాసరావు, వేటపాలెం ఇంజనీర్ శ్రావణ్, చీరాల ఇంజనీర్ షకీనా, డివిజన్ ప్రెసిడెంట్ వి విజయ్ కుమార్, సెక్రటరీ జె కళ్యాణరావు, ట్రెజరీ లైన్ ఇన్స్పెక్టర్ సింగయ్య, లైన్ మాన్లు కె విజయ్ కుమార్, జి శ్యాంబాబు, కృష్ణఫర్, శ్యామ్ పాల్గొన్నారు.

కెరీర్‌గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం హనోక్

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని చెరుకూరు నేరెళ్ల సుబ్బయ్య జెడ్‌పి హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిన్నిబోయిన శ్రీమన్నారాయణ చదువులో మెళుకువలను వివరించారు. పాఠశాల హెచ్‌ఎం బెంజిమెన్ హనొక్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగకరమైన శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సీనియర్ సభ్యులు కొల్లా శివరామకృష్ణ ప్రసాద్, పాబోలు వెంకన్న పాల్గొన్నారు.

నేడు యుటిఎఫ్ బైక్ జాతా

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

యుటిఎఫ్ ఆవిర్భావం తర్వాతనే ఉపాధ్యాయ ఉద్యమాలు ఊపందుకున్నాయని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యు చెంచయ్య అన్నారు. స్థానిక టీచర్స్‌హోంలో స్వర్ణోత్సవాల గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈనెల 27న పర్చూరులో జరిగే బైక్ జాతాలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. సమావేశానికి షేక్ మస్తాన్‌వలి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి విజయలక్ష్మి, యుటిఎఫ్ నాయకులు పి సత్యనారాయణ, ఎ శ్రీమన్నారాయణ, ఎం మాధవ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి

ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

ప్రజాశక్తి - చీరాల

విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి విద్యుత్ అధికారులకు సూచించారు. స్థానిక మున్సిపల్ సమావేశ హాలులో విద్యుత్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు. విద్యుత్ సమస్యలు తక్షణమేపరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా దృష్టి పెట్టాలని అన్నారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఎస్ఇ సత్య నారాయణ, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మునిసిపల్ కమిషనర్ రామచంద్రరెడ్డి, మునిసిపల్ డిఇ ఐసయ్య, ఈఈ కె

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బలరాం

జాని థామస్, చీరాల ఎడి శ్రీనివాసులు, వేటపాలెం ఎడి శ్రీనివాసరావు, ఎఇలు, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు పాల్గొన్నారు.

నేడు మహాగణపతి నిమజ్జనం

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని గుంటుపల్లిలో నవ రాత్రులు జూలు అందుకున్న మహాగణపతి నిమజ్జనం నేడు జరుగుతుందని గుంటుపల్లి గణపతి యూత్ కమిటి ప్రతినిధులు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా గనేషని నగరోత్సవం వైభవంగా జరుగుతుందని తెలిపారు. తీన్మార్, డీజే, మేళ తాళాలతో అంగరంగ వైభవంగా భారీ ఊరేగింపు, అన్నదాన చేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కారంచేడు

ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కేశవరపాడులో మంగళవారం ఉచిత శిబిరం నిర్వహించారు. కొడవలివారిపాలెం సహకార సొసైటీ భవనం నందు జరిగిన వైద్య శిబిరంలో నేత్ర, ఈసీజీ, బీపీ, షుగర్ జబ్బులకు 250మందికి పైగా వైద్య రీక్షలు నిర్వహించారు. రోగ నిర్ధారణ జరిగిన 50మందికి ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాలజిస్ట్ రాణి పాల్గొన్నారు.

చదువుల ఫలాలు అందరూ పొందాలి

డిబిఆర్‌సి స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ రమణమూర్తి

ప్రజశక్తి - చీరాల

చదువుల ఫలాలు అందరూ పొందాలని, ఆధునిక కాలానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిబిఆర్‌సి స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ రమణమూర్తి అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జిఓ భవన్‌లో వెస్ట్ పిక్కర్లు, సంచార జాతులకు అధికారులతో ముఖాముఖి మంగళవారం నిర్వహించారు. సంచార జాతులకు వేస్ట్ పిక్కర్లుకు పూర్తిస్థాయిలో పథకాలు పొందలేకపోతున్నారని అన్నారు. చదువులు వలన వచ్చే ఫలాలను అందుకోలేకపోవడమే అన్నారు. ఎంపీడీవో కె నేతాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ బిడ్డలను పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని చెప్పారు. మున్సిపల్ మేనేజర్ శ్యామల దేవి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ వహించాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ కె నేతాజి

కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ శేషుబాబు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎన్ రామకృష్ణ, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో - ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్ దాస్, షాడో సంస్థ ప్రతినిధి రాజా సల్మాన్ పాల్గొన్నారు.

స్కూల్‌కాంప్లెక్స్ సమావేశంలో దేవరాజ్

అర్థమయ్యే విధంగా బోధన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని ఎంఈఓ2 నీలం దేవరాజ్ ఉపాధ్యాయులకు సూచిం చారు. పెసర్లంక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి పాఠశాల హెచ్‌ఎం ఎస్‌కె భాష అధ్యక్షత వహించారు. కాంప్లెక్స్ కన్వీనర్ వి సురేష్ సమావేశం నిర్వహించారు. పెద్దపులివర్రు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అరుణ్ కుమారి, ఐలవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మాచర్ల మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో బోధన చేస్తే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. కాంప్లెక్స్ సెక్షన్‌లో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు వివరించాలని ఎంఈఓ దిశా నిర్దేశం చేశారు.

పారిశుధ్య పనులను మెరుగుపరచాలని నిరసన

ప్రజాశక్తి - చీరాల

మునిసిపాలిటీలో పారిశుధ్య పనులు మెరుగు పర్చాలని దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో మునిసిపాలిటీ ఆవరణలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలానీ మాట్లాడుతూ అన్ని వార్డులలో చెత్త తొలగించి మురుగు కాల్వలు శుభ్రపరచాలని అన్నారు. చెత్తను ఎత్తక పోవడం వలన మురుగు కాలువలను శుభ్రపరచక పోవడం వలన తీవ్ర దుర్గంధం వేదజల్లుతుందని అన్నారు. దోమలకు నెలవుగా మారుతుందని అన్నారు. ఇలా దోమలు చేరి అవి ఇళ్లలోకి వచ్చి ప్రజలను కుట్టడం వలన డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, విష జ్వరాలు వంటి రోగాలు వస్తున్నాయని అన్నారు. మునిసిపాలిటీ వారు వెంటనే మేల్కొని చర్యలు తీసుకొని దోమలు చనిపోవడానికి దోమల మందు పిచికారీ చేయాలని,ఎక్కడా చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చెత్తను ఏరివేయాలని అన్నారు.అంతే కాకుండా పట్టణంలోకి మునిసిపాలిటీ ద్వారా వచ్చే మంచినీరు కూడ వాసన వస్తున్నాయని ,వెంటనే మంచినీటిని కూడా శుభ్రపరచాలని అన్నారు.ఇకనైనా మునిసిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే దోమల మందు పిచికారీ చేయాలని, మంచినీటిని శుభ్రపరచి వీధి కుళాయిలకు వదిలి చీరాల పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ ఇబ్రహీం, షేక్ జిలానీ భాషా, నాయుడు, మోషే, ఆశ్రఫ్ పాల్గొన్నారు.

పంచాయతీలో అవినీతి లెక్క తేలేనా..?

- ముందుకు సాగని విచారణ
- తెరవెనక సూత్రధారులెవరో?
- ఉప్పుగుండూరు పంచాయతీలో 'జలజీవన్'లో అక్రమాలు

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

ఉప్పుగుండూరు పంచాయతీకి వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా గత పాలకులు గ్రామాభివద్ధికి కృషి చేశారు. తద్వారా మంచి గుర్తింపు వచ్చింది. ఐదుసార్లు ఉత్తమ పంచాయతీగా ఎంపికైంది. ప్రత్యేక అధికారుల పాలన, ప్రస్తుత పాలవర్గం పాలనలో పంచాయతీ అవినీతి మయమంగా మారింది. ప్రత్యేక అధికారుల పాలన సమయంలో అప్పటి ఇఒఆర్‌డి సుబ్బారావు ప్రత్యేకాధికారిగా పనిచేశారు. ఆయన హయాంలో పంచాయతీకి రావాల్సిన పాత బకాయిలు సుమారు రూ.40లక్షల మేర వసూలు చేశారు. సుమారు రూ.87 ట్రెజరీలో జమచేశారు. ఈ క్రమంలో అవినీతి పనులు ఆటలు సాగలేదు. దీంతో ఇఒఆర్‌డిని బాధ్యతల నుంచి తప్పించి అప్పటి ఎంపిడిఒను రాజేష్ బాబును ప్రత్యేకాధికారిగా నియమించేలా కసరత్తు చేశారు. ఎంపిడిఒ ప్రత్యేక అధికారిగా ఉన్న సమయంలో రూ. కోటి మేర శఠగోపం పెట్టారు. ఈ ఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. డిపిఒ సుబ్బారావును విచారణ అధికారిగా నియమించారు. విచారణలో అవినీతి ఎక్కడ బయట పడుతుందోనని పంచాయతీ అధికారులు కొన్ని రికార్డులు మాయం చేశారు. అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం విచారణ జరిపి రూ. 25 లక్షల మేర అవినీతి జరిగినట్లు తేల్చారు. దీంతో ఇద్దరు అధికారులు సస్పెండ్ చేశారు. వారి నుంచి స్వాహా అయిన నిధులను రికవరీ చేశారు. అనంతరం పంచాయతీకి పాలక వర్గ కొలువుతీరింది. అప్పటి నుంచి అవినీతి తారాస్థాయికి చేరింది. దీంతో సర్పంచి దేవరకొండ జయమ్మ తమ పంచాయతీలో అవినీతి జరిగినట్లు ఇటీవల స్పందనలో జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. స్పందించిన కలెక్టర్ డిఎల్‌పిఒ పద్మావతిని విచారణకు ఆదేశించారు. డిఎల్‌పిఒ నాలుగు రోజులపాటు విచారణ నిర్వహించారు. అనంతరం రికార్డులు తమ వెంట తీసుకెళ్లారు. విచారణ జరిపి 20 రోజులు దాటింది. అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవు. పూర్తి స్థాయిలో విచారణ ముందుకు సాగక పోవడానికీ ఒత్తిళ్లా లేక ప్రలోభాలు కారణమా? అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఇటీవల పంచాయతీ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని అంశాలు వెలుగు చూశాయి. అవి ఆనోట ఈనోట పడి బహిర్గత మయ్యాయి. బ్లీచింగ్ కొనుగోలు, జంగిల్ క్లీయర్స్‌కు పెద్ద మొత్తంలో ఖర్చు చేసినట్లు తెలిసింది. పంచాయతీ ట్రాక్టరుకు డీజల్ కొనుగోలులో అవతవకలు చోటు చేసుకున్నట్లు తెలిసింది. పనిముట్ల కొనుగోలు పేరుతో ఎక్కువ మొత్తంలో ఖర్చు చేసినట్లు తెలిపారు. వాటర్ ప్లాంట్ ఆదాయం జమ చేసే విషయంలో లోపాలు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

తెరవెనక సూత్రదారులు ఎవరు?

పంచాయతీ పాలకవర్గం ఉన్నప్పటికి అవినీతి జరగడానికి తెరవెనక సూత్రదారులు ఎవరనేది ప్రశ్నార్ధంగా మారింది. విచారణ పూర్తి నిర్వహిస్తే అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

'జలజీవన్'లో అవకతవకలు

ఉప్పుగుండూరు పంచాయతీని కేంద్ర పథకం జలజీవన్ పథకానికి ఎంపిక నిధులు మంజూరు చేసింది. ఈ పథకం ద్వారా అర్హులకు ఉచితంగా కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. కుళాయి కనెక్షన్ ఇచ్చేందుకు తయారు చేసిన జాబితాలో అవకతవకలు జరిగినట్లు తెలిసింది. 53 మందికి కుళాయి కనెక్షన్లు మంజూరు చేస్తూ జాబితా తయారు చేశారు. అందులో అత్యధిక భాగం పాతకనెక్షన్లు ఉన్నవారి పేర్లు ఉన్నాయి. కొందరి పేర్లు డబుల్ ఎంట్రీ అయ్యాయి. దీన్ని బట్టి చూస్తే కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయకుండానే సొమ్ము చేసుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవంగా కుళాయి మంజూరు చేయాలంటే పంచాయతీ సమావేశంలో చర్చించి తీర్మానం చేయాల్సిఉంది. అలా కాకుండా అత్యవసర సమావేశం పెట్టి తీర్మానం ఆమోదించారు. ఆజాబితాను ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు పంపారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి వెంకటేశ్వర్లు వర్కింగ్ కమిటీ 53 మంది పేర్లతో చేసిన తీర్మానం ప్రకారం కుళాయి కనెక్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. అసలు వర్కింగ్ కమిటీ ఎప్పుడు ఎర్పడిందనే స్పష్టతలేదు. జాబితా ప్రకారం ఒకేవీధి ఒకే సామాజిక వర్గానికి చెందిన 30 మందికి ఉచితంగా కుళాయిలు ఇచ్చినట్లుగా ఉంది. ఈ విషయం గురించి పత్రికల్లో వార్తలు వచ్చాయి. జాబితాలో పేర్లు ఉన్నవారు తాము గతంలో రూ.3,500 డిపాజిట్ చెల్లించి కుళాయి కనెక్షన్లు తీసుకున్నట్లు తెలిపారు. జాబితాలో తమ పేరు ఎందుకు వచ్చాయని పంచాయతీ పాలకవర్గాన్ని, అధికారులను సోమవారం నిలదీశారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-పెద్దారువీడు

మండల పరిధిలోని ఏనుగులదిన్నెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు మధుసూదనరావు తెలిపార. పాఠశాలకు చెందిన జె.శివలక్ష్మి, డి.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక విద్యార్థులకు మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి బలుసుపాటి నాగరాజు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు యు.మధుసుందన్‌రావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ యేర్వ పెద్దశివారెడ్డి, పాఠశాల సిబ్బంది, పీడీ దేవాండ్ల చంద్ర, పిఇటి బలుసుపాటి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

సన్మానం అందుకుంటున్న గాదంశెట్టి శ్రీనివాసరావు

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

తెలుగు భాషా కోవిదుడు తెలుగు పండిట్ గాదంశెట్టి శ్రీనివాసరావు అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరి వేంకట శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల గాదంశెట్టి శ్రీనివాసరావు గిడుగు రామ్మూర్తి పురస్కార అవార్డును అందుకున్నారు. అందులో భాగంగా నాగులుప్పలపాడు హైస్కూల్ నిర్వహిస్తున్న తెలుగు భాషా పాఠశాల సముదాయక సమావేశం విరామ సమయంలో శ్రీనివాసరావును మంగళవారం శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా పొన్నూరి మాట్లాడుతూ గాదంశెట్టి శ్రీనివాసరావు విద్యాశతకం, సంకల్పంనీదై, వెలుగురవ్వలు పుస్తకాలు రచించినట్లు తెలిపారు. పలువురు కవుల చిత్రపటాలు ప్రదర్శించినట్లు తెలిపారు. నాణేలు సేకరణ లాంటి సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించడంతో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయనకు అవార్డు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు రవి, రమణయ్య, ప్రధానోపాధ్యాయులు భారతిదేవి ,పి.శంకరరావు,బి.వెంకటేశ్వర్లు, ఈదుమూడి ఆంజనేయులు,పి.యలమంద, మోహనలక్ష్మి ,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

చిత్తూరు జిల్లా పనమలేరులో భవ్యశ్రీ అనే బీసీ విద్యార్థినిని ప్రేమ పేరుతో నలుగురు అత్యాచారం చేసి, సగం గుండు గీసి, నాలుగు రోజులు పాటు గదిలో బంధించి ఘోరంగా చంపటాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. సంఘ కార్యాలయంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బట్టపోతుల వెంకటేశ్వర్లు మంగళవారం మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్‌సి,ఎస్‌టి, బీసీ, మైనార్టీలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయన్నారు. వీటి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ అధ్యక్షుడు డాక్టర్ అనిల్ కుమార్, ఎస్‌సి,ఎస్‌టి, బీసీ ఐక్య వేదిక జిల్లా సెక్రటరీ సిద్దెల నాసరయ్య, బీసీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు లలితను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న శాసనాల లలిత, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన రజిని, ప్రభాకర్‌ను మంగళవారం ఘనంగా సన్మానించారు. బోయలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ఛైర్మన్ హేమ్లా నాయక్ అధ్యక్షతన పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం శుభ పరిణామమన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు శాసనాల లలిత టిఎల్‌ఎం తయారీ, రోజుకో పదం నేర్చుకుందాం అనే కార్యక్రమాన్ని యుటూబ్ ఛానల్ ద్వారా తెలియజేసి అందరికీ సుపరిచితులుగా నిలిచారని కొనియాడారు. ముఖ్యంగా సంక్రాంతి సంబరాలు, రంజాన్ వేడుకలు, క్రిస్మస్ వేడుకలతో పాటు జాతీయ నాయకుల పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 మల్లూ నాయక్, కాంప్లెక్స్ ఛైర్మన్ హేమ్లా నాయక్, సిఆర్‌పిలు దుర్గారావు, శ్రీను, ప్రాథమిక ఉన్నత పాఠశాలల. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోతురాజు కాలువ శుభ్రతకు చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

పోతురాజు కాలువను శుభ్రం చేసి మురుగునీరు సాఫీగా వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక కరవది డొంక కమ్మపాలెం వద్ద పోతురాజు కాలువపై నిర్వహిస్తున్న ఆధునీకరణ పనులను మంగళవారం పరిశీలించారు. అక్కడ స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతపై సమీప కాలనీలో నివాసం ఉండే ప్రజలకు అవగాహన కల్పించారు. వారి చేత స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ ఎన్. పిచ్చయ్య, ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమ్మపాలెంలో చేపట్టిన డ్రెయినేజీ శుభ్రత పనులను కమిషనర్ పరిశీలించారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్

పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి.....

ఆస్తిపన్ను, నీటి పన్నుల వసూళ్లపై రెవెన్యూ సిబ్బంది దృష్టి సారించాలని కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో రెవెన్యూ సిబ్బందితో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వసూలు చేయాల్సిన ఆస్తిపన్ను, బకాయిలు, నీటి పన్నుల బకాయిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ ఫీజులు వసూలు, ఖాళీ స్థలాల పన్నులపై పలు సూచనలు చేశారు. రెవెన్యూ సిబ్బంది ప్రతి ఒక్కరూ పన్నుల వసూళ్ల పనిలో ఉండాలని ఆదేశించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-దొనకొండ

దొనకొండ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె.నరసింహారావు తెలిపారు. ముంగమూరు జడ్‌పి పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఎల్. వెంకటేశ్వర్లు, అన్నం గురుకృష్ణ, రేపూడి స్నేహ, జి.సుమిత్ర, చంద్రశేఖర్, నీలంపాటి రాజు, తమ్మిశెట్టి అరవింద పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. తూర్పు గంగవరం జడ్‌పి పాఠశాలలో నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీల్లో పెద్దపోగు ఏసేబు, అన్నం గురుకృష్ణ పాల్గొని మంచి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజ నేయులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సరస్వతమ్మకు నివాళి అర్పిస్తున్న ఫోరంఫర్ బెటర్ ప్రతినిధులు

స్త్రీ విద్యకు కృషి చేసిన సరస్వతమ్మ

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల ప్రాంతంలో స్త్రీ విద్య వ్యాప్తికి పునాదులు వేసిన విదుషీమణి వెలగపూడి సరస్వతమ్మని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. మంగళవారం సరస్వతమ్మ 80వ వర్ధంతి సందర్భంగా ఫోరమ్ ఫర్ బెటర్ ఆధ్వర్యంలో ఎస్ఎంజి కళాశాల ఆవరణలో ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. సాయిబాబా మాట్లాడుతూ 1915లోనే స్త్రీల కోసం ప్రత్యేకంగా ఒక పాఠశాలను ప్రారంభించారని అన్నారు. దాని అభివృద్ధికి అహర్నిశలు పాటుపడ్డారని అన్నారు. పట్టణ నడిబొడ్డున అరెకరం స్థలాన్ని పాఠశాల కోసం దానం చేశారని అన్నారు. ఆ చిన్న విద్యాసంస్థ నేడు మహిళా డిగ్రీ కళాశాలగా అభివృద్ధి చెందిందని అన్నారు. మహిళా చైతన్యానికి ఆమె ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. స్త్రీల వికాసానికి ఆమె తన జీవిత సర్వస్వాన్ని వెచ్చించారని అన్నారు. ఆమె త్యాగం నిరుపమా నమైందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంజీ ఉన్నత పాఠశాల హెచ్ఎం టి రమాదేవి, ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మావతి జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్విజ్‌పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి ప్రశంస

క్విజ్ పోటీలో తృతీయ బహుమతి

ప్రజాశక్తి - పంగులూరు

టిసిఎస్ ఆధ్వర్యంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సబ్జెక్టుపై బాపట్లలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి రాయిని సాంబశివ మహేస్ తృతీయ స్థానంలో నిలిచారు. సోమవారం జిల్లాలోని 25మండలాలకు చెందిన 8, 9, 10 తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఒక్కొక్క మండలం నుంచి గెలుపొందిన ముగ్గురు విద్యార్థులకు మంగళవారం బాపట్లలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 64 మంది పాల్గొన్నారు. మూడో స్థానం సాధించిన సాంబశివ మహేష్ డిఇఒ చేతుల మీదుగా ధృవీకరణ పత్రం అందుకున్నాడు. తృతీయ బహుమతి సాధించిన మహేష్‌ను పాఠశాల హెచ్ఎం రమాదేవి, పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

అడవిని తలపిస్తున్న జగనన్న కాలనీ

ప్రజాశక్తి - కొల్లూరు

ఎంతో ఆర్భాటంగా ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు అడవిని తలపిస్తున్నాయి. మండలంలోని తోకలవానిపాలెం పంచాయతీలో పోతర్లంక, తిప్పలకట్ట, తోకలవానిపాలెం, తురకపాలెం, కృష్ణనగర్ ఐదుగ్రామాల లబ్దిదారులకు ఆరు ఎకరాల్లో 254ప్లాట్లు వేసి 182మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. ఇంకా 72ప్లాట్లు మిగిలి ఉన్నాయి. పట్టాలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు ఒక ఇల్లు కూడా నిర్మించలేదు. కృష్ణానది నుండి చీలిన చినరేవు ఒడ్డున ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో వరద వస్తే మునిగిపోతాయనే భయం లబ్దిదారుల్లో ఉంది. కృష్ణానదికి ఐదు లక్షల క్యూ సెక్కులు నీరు వచ్చినదంటే ఈప్లాట్లన్నీ మునిగిపోతాయి. దీనికితోడు స్మశాన వాటికి పక్కన ఇళ్ల స్థలాలు స్థలం ఇవ్వడం వలన ఇల్లు నిర్మించుకొనడానికి లబ్ధిదారులు ఎవరు ముందుకు రావడం లేదు. అధికారుల అనాలోచిత నిర్ణయంతో స్థలం నిరుపయోగంగా ఉన్నాయి. లోతట్టు ప్రాంతాలలో పొలాలు కొని ఇళ్ల స్థలాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని లబ్దిదారులు ఆరోపిస్తున్నారు. ఇళ్ల నిర్మాణానికి స్థలం అనువుగా లేదని అధికారులకు విన్నవించినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దీక్షలు

- చీరాలలో వికలాంగుల నిరసన
- అద్దంకి, కారంచేడులో మహిళల నిరసన
- రేపల్లెలో పద్మశాలీల దీక్షలు

ప్రజాశక్తి - అద్దంకి

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగు మహిళల టీం, అనుబంధ సంఘాల మహిళలు రామా టాకీస్ వద్ద రిలే నిరాహార దీక్షలు మంగళవారం చేశారు. దీక్షలు 14వ రోజుకు చేరాయి. తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నంగి మనోహరమ్మ, తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు దూళిపాల వెంకటరత్నం, బాపట్ల పార్లమెంటు తెలుగు మహిళ కార్యనిర్వా కార్యదర్శి నాగబోతు సుజాత, కొరిశపాడు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు అనుబ్రోలు కస్తూరి, కౌన్సిలర్స్ మాగులూరి తిరుపతమ్మ, మొండితోక సీతమ్మ, ఎన్ ప్రమీల, గొట్టిపాటి వెంకటరత్నకుమారి, ఎం పద్మజ, పిన్నింటి శ్రీదేవి, వజ్జా ఇందిరమ్మ, కె కుమారి, మంజుల, కోటేశ్వరమ్మ దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో శ్రీదేవి, నాగినేని రామకృష్ణ, మన్నం త్రిమూర్తులు, ఎస్‌కె మహబూబ్, ఎర్రాకుల రామాంజనేయులు, మల్లాది సుబ్బారావు, గోగులమూడి రాజశేఖర్ పాల్గొన్నారు.

కొల్లూరు : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం మండలంలోని అనంతవరంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. దీక్షలనుద్దేశించి మాజీ మంత్రి నక్క ఆనందబాబు మాట్లాడారు. జగన్ సైకోపాలనకు రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, 93 సంవత్సరాల వృద్ధురాలు వెలగపూడి సరోజినమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపల్లె : ఎంఎల్ఎ అనగానీ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు సోమవారం 13వ రోజుకు చేశారు. దీక్షా శిబిరంలో చేనేత పద్మశాలీయ నేతలు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య ప్రారంభించారు. అక్రమ అరెస్టుకు పాల్పడినంత మాత్రాన తెలుగుదేశం వెనుకంజ వేయదన్నారు. టిడిపి అన్ని వర్గాల ప్రజల అండదండలు ఉన్నాయని చెప్పారు. స్కిల్‌డెవలప్‌మెంట్‌లో లబ్ధి పొందిన యువకులు ప్రపంచవ్యాప్తంగా నిరసన చెబుతున్నాని అన్నారు. కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

చీరాల : స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో ఎటువంటి అక్రమాలు లేకపోయినా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబును కక్ష పూరితంగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. మరో 5రోజుల విచారణకు సీఐడీ అధికారులు అడగటం దుర్మార్గమని అన్నారు. బాబు అరెస్టుకు నిరసనగా మంగళవారం చేపట్టిన రిలే నిరాహారదీక్షలో విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగు దేశం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగొంట్ల కోటేశ్వరరావు, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధ్యక్షుడు పూదోట సునీల్, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడిపాక హరిప్రసాద్ శిభిరాన్ని సందర్శించారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా విడుదలౌతారని అన్నారు. శాఖమూరి రమేష్ బాబు, బందు గురన్న, ద్రోణాదుల అశోక్, నీలం జోషిబాబు, కంది వెంకటరెడ్డి, గోగాన ఆదిశేషు, ఇండ్ల వాసు, షేక్ బాషిద్, ఎన్ పోలిరాజు, ఎస్‌కె నాగుల్ మీరా, దండు పౌలురాజు, వై సుబ్బారావు, గంజి రాము, గోరిపాటి శ్రీను, గుంటూరు సుజాత, వడ్లమూడి రవి, కొట్టే శ్రీనివాసరావు, పి గోపి, ఎస్‌కె ఆంజనేయులు, జనసేన నాయకులు జి ఆదిశేషు పాల్గొన్నారు.

కారంచేడు : టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం రిలే దీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాతూరి ఆదిలక్ష్మి, మస్తాన్, సాయి, రామచంద్రరావు, అనిల్, బొడవుల శివ, గన్, గాంధీగారు, బుచ్చయ్య మాస్టర్, పేర్ని ఆంజనేయులు, లావు శ్యామ్, సుబ్బయ్య, అనంతమ్మ, కొల్లా రమాదేవి, పోతిని హైమవతి, కోడూరి చింపరమ్మ, వల్లూరి పద్మా, పైడి మనోహర్, పార్వతి, యార్లగడ్డ పద్మావతి, కొల్లా భాస్కరరావు, బోయన శీను, బీముడు, కాలేషావలి పాల్గొన్నారు.

చీరాలలో సంతకం చేస్తున్న దివ్యాంగురాలు

కారంచేడు దీక్షలో అక్కయ్యచౌదరి

కొల్లూరు దీక్షలో నక్క ఆనందబాబు

మహిళల నిరసన దీక్ష

ప్రజాశక్తి - పంగులూరు

టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని తూర్పు కొప్పెరపాడుకు చెందిన తెలుగు మహిళలు అద్దంకి పట్టణంలో నిరసన దీక్ష చేశారు. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ మహిళలు నినాదాలు చేశారు. నల్ల కండువాలు మెడలో వేసుకుని, "బాబుతో నేను" అనే పోస్టర్లను చేతబట్టి నిరసన దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు ఎనికపాటి మాణిక్యమ్మ, కొర్రపాటి కస్తూరి, ఎనకపాటి వెంకాయమ్మ, చలిచం అంజమ్మ, కొర్రపాటి నాగమ్మ, గొల్లపూడి యోగేశ్వరి, ఎనకపాటి భవాని, ఎనకపాటి అన్నపూర్ణ, రావూరి స్రవంతి, రావూరి కళ్యాణి పాల్గొన్నారు.

దీక్షల్లో తూర్పుకొప్పెరపాడు మహిళలు

గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్లో బిఎస్‌పి ఆధ్వర్యంలో గ్రామాలకు పోదాం, ప్రతి కుటుంబాన్ని పలకరిద్దాం అనే కార్యక్రమ గోడ పత్రిక మంగళవారం ఆవిష్కరించారు. సమావేశానికి మందా జోసఫ్ అధ్యక్షత వహించారు. మన మహా పురుషులు జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సాంఘిక ఉద్యమాల ఆధారంగా తయారు చేసిన రాజ్యాంగమే, భారత రాజ్యాంగం అన్నారు. అంబేద్కర్ ఇజం అంటున్న సిద్ధాంతంలో పుట్టిందే బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు. దేశవ్యాప్తంగా బిఎస్‌పి పరిపాలనలోకి రావాలని అన్నారు. నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ వర్గాలు సహకరించాలని కోరారు. ఉత్తరప్రదేశ్‌లో బెహన్జి కుమారి మాయావతి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పని చేశారని అన్నారు. అక్కడ భూమి లేని పేదలకు 18లక్షలు ఎకరాల భూమి పంచారని అన్నారు. బిఎస్‌పి వచ్చిన చోటల్లా పేదలకు భూములు పంచడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆలూరు చిరంజీవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దేవా, విలాస్‌రావు, దాసరి బుల్లయ్య, యోహాను, లాయర్ బడుగు రూపేష్, అల్లడి ఆంజనేయులు, నక్క కాంతారావు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న బిఎస్‌పి ప్రతినిధులు

దళిత నేత పెనుమల సుబ్బారావు మృతి

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణానికి చెందిన సీనియర్ దళిత నాయకులు పెనుమాల సుబ్బారావు మరణం తీరనిలోటని పలువురు పేర్కొన్నారు. ఉప్పూడి రోడ్డులోని ఆయన స్వగృహం వద్ద మృత దేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా, రేపల్లె ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా, 1994లో మాన్యశ్రీ కాన్షీరాం స్థాపించిన బీఎస్పీలో చేరి అనేక పదవులను అధిరోహించారని పేర్కొన్నారు. 2022 ఏప్రిల్ 14న మాజీ న్యాయమూర్తి జడా శ్రావణ్ కుమార్ స్థాపించిన జైభీం భారత్ పార్టీలో చేరి ప్రస్తుతం ఆ పార్టీ నేతగా కొనసాగుతున్నారు. 2020లో స్నేహ క్లబ్ వారిచే పూలే - అంబేద్కర్ సేవా రత్న అవార్డుతో హైదరాబాద్‌లో సత్కారం పొందారు. కేజీ సత్యమూర్తి, గద్దర్ వంటి విప్లవ ఉద్యమ కారులతో ప్రయాణించారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి చిక్కాల మణిలాల్, కనపర్తి రమేష్, జైభీం భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ, పల్నాడు, ప్రకాశం అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, కొరిసిపాటి వెంకటరావు, కన్వీనర్లు కృష్ణారావు, డేవిడ్, పులిపాటి హేబెలు, దేవరపల్లి కిషోర్, సముద్రాల అంబేద్కర్, జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ, వెంకటేశ్వరరావు, కర్రా బాబురావు, దళిత నాయకులు జడా రవీంద్రబాబు, మండే యాకోబు, కెవి లక్ష్మణరావు, జనసేన నాయకులు మండే ప్రసాద్, బిజెపి నాయకులు పిన్ని సాంబశివరావు తదితరులు నివాళులు అర్పించారు. బుధవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పెనుమలకు నివాళి అర్పిస్తున్న నేతలు

గణేష్ ఉత్సవాలలో అన్నదానం

ప్రజాశక్తి- సంతమాగులూరు

స్థానిక వినాయకుని గుడి వద్ద నవరాత్రుల సందర్భంగా 9వ రోజు మంగళవారం అన్నదానం చేశారు. భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో తిరునాళ వాతావరణం నెలకొంది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రమాద అంచుల్లో లాకు వంతెన

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని లంక గ్రామాల ప్రధాన రహదారూన రేపల్లె కెనాల్‌పై నిర్మించిన లాకు వంతెన 85సంవత్సరాల క్రితం నిర్మించారు. చరిత్ర కలిగిన ఈ వంతెన నేడు శిథిలావస్థకు చేరుకుంది. ఈ వంతెన మీదుగా తొమ్మిది లంక గ్రామాల ప్రజలు, స్కూలు పిల్లల బస్సులు, రాష్ట్రానికి పేరుగాంచిన ఇటుకరాయి పరిశ్రమ మొత్తం వాహనాలు రవాణ జరుగుతాయి. ఈ విషయమై సిపిఎం కొల్లూరు మండల నాయకులు బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ గతంలో స్థానిక మంత్రి, అధికారులకు అనేకసార్లు వంతెన విషయమై మాట్లాడినట్లు తెలిపారు. భారీ వాహనాలు వంతెన మీద ప్రయాణం చేయ కూడదని ఫ్లెక్సీ వేసి అధికారులు చేతులు దులుపుకున్నారని అన్నారు. ఇటీవల ప్రజాదర్బార్‌కు కలెక్టర్ కొల్లూరు వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నూతన కొత్త వంతెన నిర్మాణానికి టెండర్ పిలవాలని కోరారు.

దెబ్బతిన్న వంతెనను చూపుతున్న సిపిఎం నేత

చినుకు లేక..చింత తీరక..

- మండుతున్న ఎండలు
- ఎండుతున్న పంటలు
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఖరీఫ్ కనుమరుగవుతోంది. వర్షాలు పడాల్సిన సమయంలో ఎండలు మండి పోతున్నాయి. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో వ్యవసాయం పరిస్థితి అయోమయంగా మారింది. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్లో 2.50 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉంది. వరుణుడు ముఖం చాటేస్తుండడంతో కేవలం లక్ష ఇరవై వేల హెక్టార్లలో మాత్రమే అంతంతమాత్రంగా పంటలు సాగయ్యాయి. సకాలంలో వర్షాలు కురవక తడులు పెట్టలేని పరిస్థితి నెలకొనడంతో వేసిన పంటలు కూడా ఎండి పోతున్నాయి. దిక్కు తోచని స్థితిలో అన్నదాత కొట్టుమిట్టాడుతున్నాడు. గత ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు సాగు కాలేదు. నీటి సమస్య తలెత్తడంతో పంటలు బెట్టకొచ్చాయి. దీంతో రైతులు నష్టాల బాట పట్టాల్సి వచ్చింది.

ఈ ఏడాది రైతులకు ఖరీఫ్ సీజన్ కలిసి రాలేదు. సకాలంలో వర్షాలు కురవలేదు. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. భూగర్భజాలాలు అడుగంటుతున్నాయి. ఈనేపథ్యంలో రైతులు పంటలను సాగు చేయలేక పోతున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో 38,760హెక్టార్లు సాధారణ విస్తీర్ణం. ఈ ఏడాది ఇప్పటికి కేవలం 8,105 హెక్టార్లలో మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు. 25 శాతం మాత్రమే పంటలు వేశారు. వరి 10 వేల హెక్టార్లలో వేయాల్సి ఉండగా 210 హెక్టార్లలో నాటారు. రైతులు, రైతు కూలీలు తీవ్ర కరువు కాటకాలతో అలమటిస్తున్నారు. వర్షం కురవకపోవడంతో పాటు

వర్షాభావంతో ఎండుతున్న కంది

ఈదురు (పోటు) గాలులు విపరీతంగా వీస్తున్నాయి. ఈ గాలుల వలన భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. అక్కడక్కడ బోర్ల కింద సాగు చేసిన బత్తాయి, నిమ్మ తోటలు ఎండిపోతున్నాయి. ఇటీవల కురిసిన కొద్ది పాటి వర్షాలకు పొలాలు పదునయ్యాయి. దీంతో రైతులు పొలాలను దున్ని మెట్ట పంటలు వేయడానికి సిద్ధమయ్యారు. ఆగష్టు, సెప్టెంబర్లలో కొద్దిపాటి వర్షం కురిసింది. ఈ వర్షాలకు రైతులు తమ పొలాల్లో కంది, పెసర, సజ్జ తదితర పంటలను సాగు చేశారు. ప్రస్తుతం ఎండలు తీవ్రతరం, గాలులు విపరీంతగా వీస్తున్నాయి. దీంతో పొలంలో వేసి విత్తనాలు నేలలోనే కలిసి పోతున్నాయి. అక్కడక్కడ మొలకెత్తిన మొక్కలు గిడసబారి పోతున్నాయి. వేల రూపాయలు వెచ్చించి విత్తుకున్న పంటలు మొలకెత్తడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యాన పంటల పరిస్థితి దారుణం..

ఉద్యాన పంటల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నియోజకవర్గంలో బత్తాయి, నిమ్మ తోటలు దాదాపు 6 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వర్షాలు కురవక, బోర్లలో నీరురాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 5, 6 సంవత్సరాల పాటు పెంచిన తోటలు ఎండి పోతుంటే రైతులు తట్టుకోలేక పోతున్నారు.

మినుము ఎండిపోయింది..

గొంగటి పుల్లారెడ్డి, రైతు, సాయిబాబానగర్

పంట ఎప్పుడు పండుతుందో.. ఎండుతుందో తెలియని పరిస్థితి. ఈ ఏడాది వర్షాలు బాగా పడి పంటలు పండితే కష్టాలు తీరుతాయనుకున్నాం. ఆదిలోనే చుక్కెదురైంది. కంది నాలుగు ఎకరాల్లో సాగు చేశారు. అందులో అంతర పంటగా మినుము సాగు చేశా. వ్యవసాయ ఖర్చులు, విత్తనాలు తదితర ఖర్చులు కలిసి పెట్టుబడి ఎకరానికి రూ. 20 వేలు వరకూ అయ్యింది. వర్షాభావంతో ఈ పాటికే మినుము ఎండిపోయింది. కంది కూడా వడబడుతుంది. ఏం చేయాలో పాలు పోవడం లేదు.

పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు...

వెంకటేశ్వర్లు, రైతు, వీరాయిపాలెం

ముందస్తు వర్షాలకు ఐదెకరాల పత్తి నాటా. పంటల సాగు కోసం ఇప్పటికే రూ. 60 వేల వరకు ఖర్చు పెట్టా. వర్షాలు కురవపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. ప్రతిసారి నష్టాలకు గురవుతున్నా. మంచి దిగుబడి సాధించి అప్పులు తీర్చలేకపోతున్నాను. ఈ సారి పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందో లేదో కూడా తెలియని పరిస్థితి దాపురించింది. అప్పులు తీరే పరిస్థితి కనిపించడం లేదు.

వాహన చోదకులకు జరిమానా

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం పట్టణంలోని వై.జక్షన్లో ఎస్ఐ పులి రాజేష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనాలను ఆపి వారికి బ్రీతింగ్ ఎన్‌లైజర్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపినా,ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోయినా కఠిన చర్యలు తప్పవన్నారు. వాహన చోదకుల వద్ద వాహనాలకు సంబంధించిన పత్రాలు, లైసెన్స్ లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలం నల్లగుంట్ల పంచాయతీ పరిధిలోని పోతన్న గూడెం, అయ్యన్నకుంట గ్రామాల్లో సిడబ్ల్యుఎస్ సంస్థ ఆధ్వర్యంలో పోషకాహారంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన, ఇంటిలో తయారు చేసుకోదగిన ఆహార పదార్థాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. గర్భిణులు బాలింతలకు వైఎస్ఆర్ కిట్స్,పిల్లలకు పిపి పుస్తకాలు అందజేశారు. అనంతరం తల్లులకు, బాలింతలకు, గర్భిణులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భార్గవి, అంగన్‌వాడీలు రాజేశ్వరి, మరియమ్మ, విజయ, ఆశా వర్కర్ మల్లేశ్వరి, సిడబ్ల్యుఎస్ సంస్థ సిబ్బంది బాలరాజు, కోటేశ్వరరావు, కుడుముల బయమ్మ, దాసరి మంతమ్మ, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి అభినందనలు

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు పంచాయతీ లోని లింగా1రెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మౌలాలి ఆదర్శంగా నిలుస్తున్నారు. గురుపూజోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు, రూ.20వేల నగదు పురస్కారం అందుకున్నారు.ఆ నగదును పాఠశాల విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ ఉపయోగిస్తారని ఆయన తెలిపారు. భవనం కూడా లేని పాఠశాలలో పనిచేస్తూ విద్యాభివృద్ధికి నిత్యం పాటుపడుతున్న ఉపాధ్యాయుడు మౌలాలికి పలువురు అభినందనలు తెలిపారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై విద్యార్థులతో ఉపాధ్యాయులు

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-మార్కాపురం

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఎంపికల్లో మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ట్రిపుల్ జంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, హై జంపు, బ్యాడ్మింటన్‌లో ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.జాహ్నవి ప్రియ, కష్ణగౌడ్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థుల మానవహారం

ప్రజాశక్తి-పొదిలి

మన మట్టి – మన దేశం మహోన్నతమైనదనిప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమార్ రెడ్డి తెలిపారు. ఆజాదీక అమత మహోత్సవంలో భాగంగా విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్ద బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయులు రోజా రాణి, ఉపాధ్యాయుల బీవీ.రెడ్డి, రవి, స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

టిడిపితోనే బీసీల సంక్షేమం : అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి - గిద్దలూరు

టిడిపితోనే బీసీలకు సంక్షేమం సాధ్యమవుతుందని టిడిపి గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ ఖండిస్తూ 14వ రోజూ మంగళవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలలో మండల పరిధిలోని తిమ్మాపురం, కొంగలవీడు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు. వారికి అశోక్‌రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి జగన్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను వేధించటమే పనిగా పెట్టుకుందన్నారు. ప్రజా సమస్యల పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టిడిపి అధినేత చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి టిడిపి కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేద్దామని వైసీపీ నేతలు పగటికలలు కంటున్నారన్నారు. . ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేశావలి, తిమ్మాపురం సర్పంచి పసుపుల మళ్లీశ్వరయ్య యాదవ్, పందనబోయిన భూపాల్ యాదవ్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, రాచర్ల మండల టిడిపి అధ్యక్షుడు కటికే యోగానంద్, నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, సుబ్బరాయశర్మ తదితరులు పాల్గొన్నారు. **మార్కాపురం :** వైసిపి పతానికి రోజులు దగ్గర పడ్డాయని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి బీసీ నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సైకో పోవాలి... సైకిల్ రావాలన్నారు. అప్పుడే రాష్ట్ర ప్రజలు బాగుంటారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి తప్పక వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి వాణిజ్య

మార్కాపురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల

విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, రాష్ట్ర నాయకులు డి.మస్తానయ్య, టిడిపి బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పిన్నిక శివ,ఉపాధ్యక్షులు డి.నాసరయ్య తదితరులు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** వైసిపిని ఆంధ్రప్రదేశ్ నుంచి సాగనంపే వరకూ నిరంతరం పోరాటం చేద్దామని, ఆ బాధ్యత మనందరిపై ఉందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పిలుపు నిచ్చారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో 14వ రోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి, మచ్చలేని చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి రిమాండ్‌కు పంపి పైశాచిక ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. చంద్రబాబు ప్రజా క్షేత్రంలో అడుగు పెట్టే వరకు నిరసనలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగా నారాయణరెడ్డి, చిట్టేల వెంగళరెడ్డి, చేకూరి ఆంజనేయులు, షేక్ జిలాని, షేక్ మస్తాన్‌వలి, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, తోటా మహేష్ నాయుడు, ప్రసాద్, కోట్ల గోవిందు, షేక్ ఇస్మాయిల్, చేదూరి కిశోర్, అనుమాలశెట్టి సుబ్బారావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగా పోటీలకు ఎంపికై న విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు పెద్దదోర్నాల విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వీరాంజనేయులు, మహేష్, రాబిన్ థెరిసా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డిడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎంఇఒ మస్తాన్ నాయక్, పీడీలు ఆర్.రామా నాయక్, హెచ్.రామా నాయక్, స్టాఫ్ సెక్రటరీ నాగమూర్తి,ఉపాధ్యాయులు విజయ మాణిక్యం, అనసూయ దేవి, కిరణ్ కుమార్, పోలయ్య, మీటే నాయక్ అభినందించారు.

బ్లాక్ డేను జయప్రదం చేయండి

- అక్టోబర్ 3న కలెక్టరేట్ వద్ద ధర్నా
- కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయాలి
- సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ చుండూరి రంగారావు పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

లఖింపూర్ ఖేరీ ఘటనకు బాధ్యులైన కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడుపై మోడీ ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకోకపోవటాన్ని నిరసిస్తూ అక్టోబర్ 3న ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగే బ్లాక్ డేను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చూండూరి రంగారావు మాట్లాడుతూ 2021 అక్టోబర్ 3న లఖింపూర్ ఖేరీ ఘటనకు బాధ్యులైన కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు నలుగురు రైతులతో పాటు ఒక పాత్రికేయుని కార్లతో తక్కొంచి హత్య చేశాడన్నారు. ఇందుకు కారణమైన మంత్రిని బర్తరఫ్ చేసి చట్ట ప్రకారం శిక్షించాలన్న జాతీయ సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్‌ను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. మంత్రి బర్తరఫ్ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ అక్టోబర్ 3వ తేదీ ఒంగోలు ప్రకాశం భవనం వద్ద ధర్నా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులర్పించటం జరుగుతుందన్నారు. లఖింపూర్ ఖేరీ ఘోరాన్ని తలపింపజేసే రూపక ప్రదర్శనలు నిర్వహించి బ్లాక్ డేగా పాటిస్తామన్నారు. కార్యక్రమంలో రైతులు, కార్మిక సంఘాలు, రైతు నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె మాబు, వి.బాలకోటయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు జుజ్జూరి జయంత్ బాబు, సుబాబుల్, జామాయిల్ రైతు సంఘం నాయకులు కె.వీరారెడ్డి, సిపిఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి ఎస్.లలిత కుమారి, ఏఐకెకెఎస్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, అఖిల భారత రతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కోడూరి హనుమంతరావు, ఏఐకె ఎన్.నాగరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఏఐటియుసి నాయకులు పివిఆర్ చౌదరి, ఏఐఎఫ్‌టియు నాయకులు ఎంఎస్ సాయి, సయ్యద్ సర్ధార్ పాల్గొన్నారు.

మాతాశిశు వైద్యశాల సందర్శన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని మాతాశిశు వైద్య శాలను డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్, జాయింట్ కమిషనర్ డాక్టర్ సరళమ్మ మం గళవారం సందర్శించారు. హాస్పి టల్‌లోని లేబర్‌రూమ్, ఆపరేషన్ థియేటర్, మ్యాటి వార్డు, యాన్టినేటల్ వార్డును పరిశీలించారు. కొత్తగా నిర్మి స్తున్న ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌ను పరిశీ లించి.. తగు సూచనలు చేశారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి.. తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట్రావు, పిడియాట్రిక్ డాక్టర్ సంధ్య పాల్గొన్నారు.

వార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ సరళమ్మ

మోకాళ్లపై నిల్చొని

న్యాయదేవతకు టిడిపి శ్రేణుల విన్నపం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణం అమరావతి గ్రౌండ్స్ లో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. 14వ రోజు దీక్షలో భాగంగా మంగళవారం కనిగిరి మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించి దీక్షలో పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ కేసుల నుంచి బయటపడాలని మోకాళ్లపై కూర్చుని న్యాయ దేవతను వేడుకుంటూ.. వినూత్న నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబును ఎదుర్కొనలేక కక్షసాధింపుతో అక్రమ అరెస్టు చేయించి జైలుకు పంపించి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. సైకో ప్రభుత్వంలో ఎవరికీ రక్షణ లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లాలని కోరారు. చంద్రబాబు అరెస్టుపై దేశ,విదేశాల్లో సైతం ఉద్యోగులు ముందుకొచ్చి మద్దతు పలుకుతున్నారంటే చంద్రబాబు నిజాయితీగల నాయకుడని తెలుస్తోందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలో బేరి పుల్లారెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బాలు ఓబులురెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, గార్లపాటి రమణయ్య, గుదే రమణయ్య, ముచ్చుమారి చెంచిరెడ్డి, సైకం మలకొండారెడ్డి, మాలపటి ఓబులురెడ్డి, కిషోర్, సిద్దటపు వెంకటరెడ్డి, మితికెల శ్రీను, బొడ్డుబోయిన నరసింహారావు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- పనితీరులో పద్ధతి మార్చుకోవాలి - కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పక్కాగృహాల నిర్మాణాలలో ప్రణాళిక లేకుండా పని చేస్తే అధికారులు పురోగతి ఎలా సాధిస్తారని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. గహ నిర్మాణాలు, భూముల రీ సర్వే, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల నిర్వహణపై డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పని తీరులో పద్ధతి మార్చుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. భట్టిప్రోలు మండలంలోని 42 లేఆవుట్లలో 2,900 గహాలు లక్ష్యం కాగా కేవలం 450 గహాలు నిర్మించడం ఏమిటని నిలదీశారు. చీరాల పట్టణ పరిధిలో 2,300 గహాలకు గాను కేవలం 480 పూర్తి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. మిగిలిన మండలాలలో పురోగతి లేకపోవడంపై అసంతప్తి వ్యక్తం చేశారు. చీరాల డివిజన్లో 12 శాతం, రేపల్లె డివిజన్లో ఏడు శాతం మాత్రమే పురోగతి ఉండడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా కేవలం 256 ఇంకుడు గుంతలు మాత్రమే పూర్తి కాగా 1,310 ఇంకుడు గుంతలు పెండింగ్లో ఉండడంపై ఆరా తీశారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పని కల్పించి వలసల నివారణపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. నీరు, విద్యుత్ సౌకర్యాల కల్పనపై అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పురోగతి సాధన పై దష్టి సారించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

భూముల రీసర్వే ప్రక్రియ రెండో విడత కింద 22 గ్రామాలలో హద్దురాళ్ల ఏర్పాటు గడువు దాటినప్పటికీ లక్ష్యాలను చేరుకోకపోవడంపై కలెక్టర్ రంజిత్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 25వ తేదీలోగా 29,495 హద్దురాళ్ళు సర్వే పూర్తయిన భూముల్లో ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం 10,000 మాత్రమే వేయడంపై తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. రీ సర్వే ను సాకుగా చూపి సర్వేయర్లు తమ విధులు సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. చీరాల డివిజన్ లోని 16 గ్రామాలలో 1980 హద్దురాళ్ళు వేయాలని లక్ష్యం కాగా నేటికీ 12,5002 మాత్రమే పూర్తి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు గ్రామస్థాయిలో సర్వేయర్లు బాధ్యతగా పనిచేయడం లేదని మందలించారు. పూర్తిస్థాయిలో లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ పనిచేయకపోవడం ఏమిటని నిలదీశారు. జిల్లాలో మూడో విడత రీ సర్వే కార్యక్రమానికి 73 గ్రామాలను ఎంపిక చేశామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈనెల 30వ తేదీ నుంచి జిల్లాలో లాంచనంగా ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పాఠశాలలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున, కార్యక్రమం జరిగే రోజున ఆ ప్రాంతంలో సెలవు దినం ప్రకటించాలన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దష్టి సారించాలన్నారు.

బాపట్లలో సాగు చేస్తున్న పంటలను ఈ క్రాప్ బుకింగ్, ఈకేవైసీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 46 శాతం ఈ కేవైసీ నమోదయ్యిందని సత్వరమే నూరు శాతానికి చేరుకోవాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ఆర్డీవోల పర్యవేక్షణ పెరగాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏడు రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. ముందస్తు సర్వే పక్కాగా ఉండాలన్నారు. 14 రకాల ఔషధాలు ప్రజల కోసం సిద్ధం చేసుకోవాలని అధికారులకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఆర్డీవోలు, జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో

మరుగుదొడ్లు ఉండేలా చర్యలు

- ఇంటింటికీ కుళాయి పనులు పూర్తి చేయాలి
- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మరుగుదొడ్లు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో సంక్షేమ, అభివద్ధి అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్.డబ్ల్యు.ఎస్. ఏఈ, ఎంపిడిఒలు జిల్లాలో మరుగుదొడ్లు లేని అంగన్ వాడీ కేంద్రాలను గుర్తించి నివేదిక పంపించాలన్నారు. జలజీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికి కుళాయి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రతి ప్రభుత్వ భవనానికి జలజీవని మిషన్ ద్వారా కుళాయిలు కచ్చితంగా నిర్మించాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పంపించి అనుమతులు పొందాలన్నారు. హౌసింగ్ 90 రోజులకు సంబంధించి కూడా ప్రతిపాదనలు పంపించాలన్నారు. హార్టీకల్చర్ స్ట్రాటేషన్ వచ్చేనెల మొదటి వారంలోపు పూర్తిచేయాలన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌ను వచ్చేనెల రెండో తారీఖున కచ్చితంగా పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వేను పూర్తి స్థాయిలో నిర్వహించాలని ఆయన చేశారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలను లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్.పి. సిఈఒ బి.జాలిరెడ్డి, సిపిఒ డి.వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ కె.శీనారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్దన్అ అలీ, హౌసింగ్ పీడీ ఈమని పేరయ్య, ఇరిగేషన్ ఎస్ఈ లక్ష్మారెడ్డి, జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి ఉషారాణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు

- రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది..
- వేగవంతంగా 'రామాయపట్నం' పనులు
- రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చే విషయమై.. రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన చేస్తు న్నట్లు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్ చెప్పారు. రామాయపట్నం ఓడరేవు నిర్మాణంతో అభివృద్ధిపరంగా నెల్లూరు, ప్రకాశం జిల్లాల ముఖ చిత్రం పూర్తిగా మారనున్నదని తెలిపారు. మంగళవారం ఆయన నెల్లూరు నుంచి విజయవాడ వెళుతూ రామాయపట్నం ఓడరేవు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఒంగోలు ఎన్ఎస్‌పి అతిథి గృహంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామాయపట్నం ఓడరేవు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. డిసెంబర్ నాటికి మొదటి బెర్త్ పూర్తవుతుందని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పినట్లు ఆయన వివరించారు. ఈ ఓడరేవు నిర్మాణంతో ఎలాంటి సారం లేని భూముల విలువ కూడా పెరిగినట్లు స్థానికులు చెప్పినట్లు ఆయన వెల్లడించారు. ఈ పోర్టుకు సమీపం లోనే నిర్మిస్తున్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు కూడా 95 శాతం పూర్తయ్యాయన్నారు. రామాయపట్నంలో పోర్ట్ నిర్మించాలన్నది ఈ ప్రాంత వాసుల చిరకాల ఆకాంక్ష అని, వీటి నిర్మాణంతో పాటు గతంలో ఎన్నడూ లేని రీతి లో తీర ప్రాంతం మొత్తాన్నీ అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవడం సంతోకర మన్నారు. ఫిషింగ్ హార్బర్‌లు, ఓడరేవుల నిర్మా ణంతో తీర ప్రాంతాన్ని అన్నివిధాలా అభివద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఏమైనా లోపాలు ఉంటే ఎత్తిచూపడంలో తప్పులేదని, ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి అభివద్ధి కార్య క్రమాలను కూడా మీడియా నిష్పక్షపాతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. నేటి పాత్రికేయులు, భావి తరాలకు తెలిసేలా గత 100 ఏళ్లలో సమాజాన్ని ప్రభావితం చేసిన సీనియర్ జర్నలిస్టుల జీవిత చరిత్రతో ప్రత్యేక పుస్తకాన్ని రాష్ట్ర మీడియా అకాడమీ తరఫున ముద్రిస్తున్నట్లు కొమ్మినేని శ్రీనివాసరావు చెప్పారు. నవంబర్ మొదటి వారంలో ఈ పుస్తకాన్ని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ కొమ్మినేని